నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

ములుగు

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 11 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 11, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12


- సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల్లో ప్రగతి
- ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేశాం
- మండలకేంద్రంలో ఫైర్ స్టేషన్ ప్రారంభించాం
- జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి
- బీఆర్ఎస్‌లో తాడ్వాయి కాంగ్రెస్ సింగిల్ విండో చైర్మన్, కాటాపురం బీజేపీ వార్డు సభ్యుడి చేరిక

8

## అభివృద్ధిని చూసే చేరికలు



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, పక్కన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్

# చిన్న జిల్లాలు.. ప్రగతి ఖిల్లాలు

- అందుబాటులోకి పాలనా సౌధాలు
- ప్రజలకు చేరువైన ప్రభుత్వ పాలన
- చింత తీర్చిన కొత్త జిల్లాలు
- తప్పిన వ్యయప్రయాసలు
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటై ఏడేళ్లు పూర్తి
- నేడు నూతన జిల్లాల ఆవిర్భావ దినోత్సవం

- అభివృద్ధిపథంలో అడవుల జిల్లా
- ప్రజా సేవకు మెరుగైన సౌకర్యాలు
- ములుగులో అన్ని కార్యాలయాలు అందుబాటులోకి
- రాష్ట్రంలో చివరి జిల్లాగా ప్రత్యేక గుర్తింపు
- పర్యాటక పరంగా అభివృద్ధి
- రామప్పకు యునెస్కో గుర్తింపు
- గిరిజన ప్రాంతంలో విద్యావ్యవస్థ బలోపేతం

2లో

## మెరిసిన నల్లనేల

భూపాలపల్లి జిల్లాకేంద్రంలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్



ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న ప్రాంతాల ప్రజలకు పాలన చేరువ చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ స్వరాష్ట్రంలో చిన్న జిల్లాలను ఏర్పాటు చేశారు. 2016 సెప్టెంబర్ 11 ఏర్పడిన జయశంకర్ భూపాలపల్లిలో భౌగోళికంగా ఎన్నో మార్పులు, చేర్పులు జరిగాయి. ఏడేళ్ల క్రితం భూపాలపల్లి వరంగల్ జిల్లా పరిధిలో ఉండేది. తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు , పోలీస్ స్టేషన్ మినహా ఇక్కడ ఏ కార్యాలయాలు ఉండేవి కావు. అనతి కాలంలోనే భూపాలపల్లి కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చెందింది. రాష్ట్రానికే వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. జిల్లా కార్యాలయాలతో పాటు సమీకృత కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్ కాలేజీ, 500 పడకల దవాఖాన అందుబాటులోకి వచ్చాయి. పల్లెలు పట్టణాలకు దీటుగా తయారయ్యాయి. సింగరేణి పారిశ్రామిక ప్రాంతం కావడం, అందులోనూ జిల్లాగా మారడంతో ఇక్కడ ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి.

*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 10(నమస్తే తెలంగాణ)*

## మురిసిన ములుగు

ములుగు జిల్లాకేంద్రంలో నిర్మించిన పోలీస్‌స్టేషన్



తెలంగాణలో కొత్త శకం మొదలై ఏడేళ్లు పూర్తయ్యింది. నాడు పది జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ప్రభుత్వం 31 జిల్లాలుగా మార్చగా 2019 ఫిబ్రవరి 17న ములుగును కొత్త జిల్లాగా ఏర్పాటు చేశారు. ఒకప్పుడు గిరిజన గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే నరకయాతన పడేది. అధికారులు సైతం వెళ్లలేని పరిస్థితి ఉండేది. ప్రస్తుతం పరిస్థితి మారింది. ములుగులోనే జిల్లా కార్యాలయాలు ఏర్పాటవడంతో పరిపాలన వారి ముంగిట చేరింది. ప్రజలకు మెరుగైన సేవలందుతున్నాయి. వెనుకబడిన ప్రాంతం కావడంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులతో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేసింది. విద్య, వైద్య సేవలకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. మెడికల్ కళాశాల ఏర్పాటు, సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందింది. రామప్ప ఆలయానికి యునెస్కో గుర్తింపు దక్కింది. రాష్ట్రంలో చివరి జిల్లాగా ఏర్పడినా ఇతర జిల్లాలతో ములుగు అభివృద్ధిలో దూసుకుపోతున్నది.

*- ములుగు, అక్టోబర్ 10 (నమస్తేతెలంగాణ)*

## బీఆర్ఎస్‌దే విజయం

- గెలుపును ఏ శక్తీ ఆపలేదు
- ఢిల్లీ గులాంల మాటలు ప్రజలు నమ్మరు
- భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- నియోజకవర్గమే మా కుటుంబం : గండ్ర జ్యోతి
- డబుల్ బెడ్‌రూం ఇండ్లలో గృహప్రవేశం చేసిన గుడాడ్‌పల్లి వాసులు
- ఎన్నికలు ఏవైనా గండ్ర వెంటే మేమంతా : గ్రామస్తులు

8



గుడాడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గుడాడ్‌పల్లిలో ఇటీవల 40 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ చేయగా లబ్ధిదారులు గృహప్రవేశానికి ఎమ్మెల్యే గండ్ర దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగ కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా గండ్ర మాట్లాడారు. ఢిల్లీ గులాంలు ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ మళ్లీ గెలిపిస్తే భూపాలపల్లి నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తామన్నారు. ఈ సందర్భంగా 'ఎన్నికలు ఏవైనా మేం బీఆర్ఎస్ వెంటే ఉంటాం.. కారు గుర్తుకే మా ఓటు.. ఏ పార్టీకీ ఇక్కడ చోటు లేదు.. మా ఓటు గండ్ర వెంకటరమణారెడ్డికే' అని గ్రామస్తులు స్పష్టం చేశారు.

*-జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్10 (నమస్తే తెలంగాణ)*

## 16న జనగామకు సీఎం కేసీఆర్

- ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్న ఉద్యమనేత
- వికాస్‌నగర్ వద్ద బహిరంగసభకు ఏర్పాట్లు
- హాజరుకానున్న మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు

IV